మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :300 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 31-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066





# ఉగాది పచ్చడిలా తెలంగాణ బడ్జెట్ షడ్రుచుల సమ్మిళితం

- దేశంలో తెలంగాణ ఓ వెలుగు వెలగాలి..
- పెట్టుబడుల నగరంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి
- దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలబెడతాం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ భాషా సాంస్కృతిక,దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోఉగాది వేడుకలు

:తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.విశ్వావసు నామ సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ భాషా సాంస్కృతిక,దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యేలు అద్లూరి లక్ష్మణ్, శంకరయ్య,మల్ రెడ్డి రంగారెడ్డి,ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో నడుస్తోంది.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉగాది పచ్చడిలా షడ్రుచుల సమ్మిళితం.వ్యవసాయం అభివృద్ధి,పేద పిల్లలకు విద్య అందిచేందుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చాం.విద్య,వైద్య,ఉద్యోగ,ఉపాధి, సంక్షేమం అన్నిటికీ నిధులు కేటాయించాం.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. దేశంలో తెలంగాణ ఓ వెలుగు వెలగాలి.. దేశానికే ఆదర్శంగా నిలవాలి.దేశంలో కొత్త నగరాల నిర్మాణం జరగాలి.అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తెలంగాణ శ్రీకారం చుట్టింది.ఫ్యూచర్ సిటీ పెట్టుబడుల నగరంగా అభివృద్ధి చెందుతుంది. దేశంలో ఫుడ్ సెక్యూరిటీ యాక్టును తీసుకొచ్చి పేదల ఆకలి దూరం చేసేందుకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఇప్పుడు పేదలకు సన్న బియ్యం అందించే పథకానికి ఉగాది రోజున శ్రీకారం చుడుతున్నాం.దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరసలో నిలిచింది.రైతులు పండించిన సన్న ధాన్యాన్ని పేదలకు అందించబోతున్నాం.అలాగే పేదల ఆదాయం పెంచాలనేది మా ప్రభుత్వ విధానం.ఇది రాజకీయాలు చేసే సందర్భం కాదు..అభివృద్ధి చేసే సందర్భం.మా ఆలోచనలు, సంకల్పంలో స్పష్టత ఉంది.తెలంగాణ రైజింగ్-2050 ప్రణాళికతో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలబెడతామని చెప్పారు.

# శ్రీమంతులే కాదు.. పేదలు తినాలి



## తనకు,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నందికి పందికి ఉన్నంత తేడా...!!

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## హుజూర్ నగర్ లో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

:శ్రీమంతులు తినే సన్న బియ్యం.. ఇకపై పేదలూ తింటారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు.రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉగాది పండగ రోజు ఈ పథకం ప్రారంభించడం తనకు సంతోషంగా ఉందన్నారు.పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకే ఈ సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.పండగలకే కాదు.. ప్రతిరోజూ పేదలకు తెల్ల అన్నం తినాలని ఆయన ఆకాంక్షించారు.పేదలకు ఆహార భద్రత కోసమే ప్రజాపంపిణీ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. పీడీఎస్‌ను 70 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అమలు చేసిందని..దీనిని నాటి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ కొనసాగించారని గుర్తు చేశారు. అయితే దొడ్డు బియ్యం ఇస్తే చాలా మంది అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు దొడ్డు బియ్యం తినడం లేదని.. మిల్లర్ల మాఫియాలోకి వెళ్తోందని విమర్శించారు.దొడ్డు బియ్యంతో ఏటా రూ.10 వేల కోట్ల దోపిడీ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

ఈ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు.ఇది తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన అభివర్ణించారు.నల్గొండ రైతాంగాన్ని ఆదుకోవడానికి నెహ్రూ కాలం నుంచి.. నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు నిర్మించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.అయితే ప్రతిష్టాత్మక ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో

2లో

## రూ.33,700 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ



రాయపూర్: ప్రధానమంత్రి మంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ లో రూ.33,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆదివారంనాడు శంకుస్థాపన చేశారు. విద్యుత్, చమురు-సహజవాయువు, రైల్వేస్, రోడ్లు వంటి కీలక రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. బిలాస్‌పూర్‌లో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు దక్కేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో 3 లక్షల మందికి పేద ప్రజలకు కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. నవరాత్రి తొలిరోజునే బిలాసపూర్‌లో వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. "నవరాత్రుల తొలిరోజు .ఇక్కడ ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. మాతా మహామాయి సొంత గడ్డ ఇది. కౌసల్యా దేవి పుట్టినిల్లు కూడా ఇదే. శక్తిమాతను ఆరాధించే ఈ తొమ్మిది రోజులు ఛత్తీస్‌గఢ్ ప్రజలకు చాలా ప్రత్యేకం. ఈ శుభతరుణంలో ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది" అని మోదీ అన్నారు. కొద్ది నిమిషాల క్రితమే రూ.33,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు మొదలయ్యాయని, వీటిలో పేదలకు ఇళ్లు, స్కూళ్లు, రోడ్లు, రైల్వేలు, విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్స్ వంటి ప్రాజెక్టులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఉద్దేశించినవని, ఈ గణనీయమైన అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని అన్నారు.

## ఆ పరిస్థితులు మారిపోయాయి.. లైట్ తీసుకోవద్దు



సిద్దిపేట : మన ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలని.. ముందు తరాలకు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఆదివారం నాడు సిద్దిపేట బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో శ్రీ విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది ఉత్సవం పంచాంగ శ్రవణంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడారు. విశ్వావసు నామ సంవత్సరం సిద్దిపేట, రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని హరీష్‌రావు అన్నారు.గతంలో పంచాంగ శ్రవణానికి చాలా ప్రాముఖ్యత ఉండేదని.. అది ఆధునిక ప్రపంచంలో క్రమంగా కోల్పోతుందని హరీష్‌రావు చెప్పారు. అందరూ యూట్యూబ్‌లోనే జాతకం చూసుకుంటున్నారని తెలిపారు. రానురాను పంచాంగ శ్రవణ ప్రాముఖ్యం తగ్గుతుందన్నారు. నేడు మన చేతిలో ఉన్న మొబైల్ మనల్ని ఏకాగ్రతగా ఉండనియడం లేదని చెప్పారు. ఎమ్మెల్యేగా సిద్దిపేటలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని, సీఎంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌ది అని చెప్పారు. బ్రాహ్మణులు బాగుంటే దేవుడికి పూజాదికాలు బాగా అందుతాయన్నారు. సమాజం సుభిక్షంగా ఉంటుందని హరీష్‌రావు తెలిపారు. దేవాలయ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తేదీన ప్రభుత్వ ఖజానా నుంచి కేసీఆర్ జీతాలు అందించారని హరీష్‌రావు చెప్పారు. వేదాలను, దేవుడిని, బ్రాహ్మణులను గౌరవించే వ్యక్తి కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్తును ఒక ఆధ్యాత్మిక వేదికగా మార్చాలని అన్నారు. ప్రతి సమాజానికి ఆధ్యాత్మిక భావన ఎంతో ముఖ్యమని.. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు, పోలీసులు చేయలేని పనిని దేవుడిపై భక్తితో చేయగలుగుతామని అన్నారు. విదేశాల్లో మన సంస్కృతి సంప్రదాయాలను చక్కగా పాటిస్తే.. మనం మాత్రం లైట్ తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలను ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎంత దగ్గర చేస్తే సమాజం అంత సుభిక్షంగా ఉంటుందని అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తున్నామని ప్రకటించారు. హిందూ ధర్మ పరిరక్షణను నిలబెట్టుకుంటూ, పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను అందించాలని హరీష్‌రావు పేర్కొన్నారు.

# శ్రీమంతులే కాదు.. పేదలు తినాలి



నాటి సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఏడాదికి కిలోమీటర్ తవ్వినా ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తయ్యేదని ఆయన చెప్పారు.కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. శకునం చెప్పే బల్లి.. కుడితిలో పడి చచ్చినట్లుగా బీఆర్ఎస్ పార్టీ నేతల పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు.సన్న బియ్యం ఎలా ఇస్తారని వారు శాపనార్థాలు పెడుతున్నారన్నారు.కానీ తమ సంకల్పబలం చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. అర్హులైన అందరికి ఈ సన్నబియ్యం పథకాన్ని అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు.అలాగే రైతు రుణ మాఫీ కూడా చేశాం అన్నారు. తనకు బీఆర్ఎన్ అధినేత కేసీఆర్‌కు నందికి పందికి ఉన్నంత తేడా ఉందన్నారు.అయినా..బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తనతో పోల్చుకోవడం ఏమిటని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# ఉగాది పంచాంగ శ్రవణం





హనుమకొండ మార్చి 30 నమస్తే హైదరాబాద్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర (2025 – 2026) తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా.. శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు ఉగాది పండగ ను ఘనంగా నిర్వహించారు. పండితులు జగన్ అయ్యగారు పంచాంగ శ్రవణ%శీ% చేశారు. ఉగాది వేడుక, పంచాగ శ్రవణం, వేద పండితుల ఆశీర్వచనం, షడ్రుచుల ఉగాది పచ్చడిహాసేవనం, భక్షాలు, ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం విశిష్ట సేవలందించిన వాళ్ళని ఉగాది పురస్కారాలతో సత్కరించారు. శాలువా కప్పి, పూల మొక్క, మెమంటో అందింది శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# శుభప్రదం విశ్వావసు నామసంవత్సరం

తెలుగు నూతన సంవత్సరం విశ్వావసుకు స్వాగతం పలుకుతూ ఆది వారం రాజన్నసిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఉగాది వేడకల ను ఘనంగా జరుపుకున్నారు. మామిడి తోరణాలు, భక్షాలు, పచ్చడి, పిండి వంటలతో ఇళ్లు కళకళలాడాయి. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. జిల్లాలోని దేవా లయాల్లో ఎంతో ఉల్లాసంగా పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మార్కండేయ, లక్ష్మీవేం కటేశ్వరస్వామి, వాసవి కన్యకాపరమేశ్వరీ, హనుమాన్ దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు జరిగాయి. పలుసం స్థల ఆధ్వర్యంలో కవి సమ్మేళనాలు నిర్వహించారు. సిరిసిల్ల మార్కండేయ దేవస్థానంలో విశ్వావసు నామ సంవత్సరంలో కలిగే ఫలితాలను పంచాంగ శ్రవణం ద్వారా వేద పండితులు వివరించారు. వేద పండితులు కోట లక్ష్మీనర్సయ్య, కోడూరి విజయ్‌భాస్కర్, తేల్ల ప్రవీణ్ శర్మ, పాశికంటి కృష్ణహరి, కోడూరి విద్యాసాగర్ శర్మ రాశిఫలాలను వివరించారు. విశ్వావసు నామ సంవత్స రంలో మంచి ఫలితాలు ఉంటాయని, వర్షాలు సమృద్ధి గా పడుతాయని సిరిసిల్ల వస్త్రోత్పత్తి రంగంలో ఉపాధి అవకాశాలు మెరగువుతాయని, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతారని తెలిపారు. కృష్ణ పక్షంలో సంక్రమణం జరగడం వల్ల సుభిక్ష, క్షేమ, ఆరోగ్యాలు కలుగుతాయని వివరించారు. పంచాంగ శ్రవణంలో పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, పద్మశాలి సంఘం ప్రతినిధు లు, పాల్గొన్నారు. సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు రేపాక రాజుశర్మ పంచాంగ శ్రవణం చేశా రు. జిల్లాకేంద్రంలోని హనుమాన్, ఇతర దేవాలయాల్లో జరిగిన పంచాంగ శ్రవణాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ మార్చి 30 నమస్తే హైదరాబాద్ ఈద్–ఉల్–ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు వరకు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్నిరూపుమాపే గొప్పపండుగల్లో ఒకటి రంజాన్ అని అన్నారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్నిరూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని వెల్లడించారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని తెలియజేసారు.

గంగా జమున తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు . ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మనదని అన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్షించారు. మరో సారి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మామ్ ఏంజెల్ స్కూల్ లో మోడీ మన్ కీ బాత్ 120 ఎపిసోడ్

ఘట్కేసర్ మార్చి 30 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ లో ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి బూత్ అధ్యక్షురాలు ఆకుల పద్మ ఆధ్వర్యంలో మామ్ ఏంజెల్ ప్లే స్కూల్లో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 121 ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి విచ్చేసి, బిజెపి నాయకులతో కలిసి ప్రసంగాన్ని వీక్షించారు.

ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రేడియో ద్వారా ప్రజలతో సంభాషిస్తూ,దేశ అభివృద్ధిలో వాళ్ళందరినీ భాగస్వాముల్ని చేస్తూ, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ “మన్ కీ బాత్” కార్యక్రమం తీసుకొచ్చారని, రాజకీయాలకు అతీతంగా దేశంలోని సామాన్యులను, అసామాన్య గాథాలను ఇందులో ప్రస్తావిస్తున్నారని, దేశ పౌరులపై లోతైన ప్రభావం చూపించడంలో సందేహం లేదని ప్రధానమంత్రిగా కాకుండా స్నేహితుడిగా, సంరక్షకుడిగా, సన్నిహితుడిగా, వివిధ సందర్భాల్లో, వివిధ పాత్రల్లో, ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా “మన్ కీ బాత్” కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరేశం,కొన్నే మాధవి, కట్ట మధుసూదన్ రెడ్డి, యువ మోర్చా నాయకులు





కొమ్మిడి విక్రాంత్ రెడ్డి అనిల్ గౌడ్, చెల్లక శ్రీధర్, లంబ రమేష్ యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, పవన్ సింగ్, హర్షవర్ధన్ రామ కృష్ణ, అభి, మోతే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# స్కూటీపై నిలబడి, నడిరోడ్డులో షాకింగ్ స్టంట్ చేసిన అమ్మాయి..

ప్రస్తుతం ప్రతి ఒక్కరూ స్టంట్స్ ద్వారా తమను తాము రాత్రికి రాత్రే ఫేమస్ కావాలని తపన పడుతుంటారు. పరిస్థితి ఎలా ఉందంటే కనీసం తమ ప్రాణాలను సైతం పట్టించుకోవడం లేదు. మనం చూస్తే, స్టంట్ అనేది ఒక క్రీడ, దానిని సరిగ్గా చేస్తే, చూసే వ్యక్తులు చాలా ఆకట్టుకుంటారు. అయితే, కొందరు జనం దీన్ని ఒక ఆటగా భావించి ఎక్కడబడితే అక్కడ చేస్తుంటారు. దీనివల్ల ఇతరులు కూడా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. తాజాగా ఇలాంటి సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. అందులో అమ్మాయిలు స్కూటర్ పై అద్భుతమైన విన్యాసాలు చేశారు.మీరు సినిమాల్లో స్కూటర్ లేదా బైక్ ఎక్కి స్టంట్స్ చేయడం తరచుగా చూసే ఉంటారు. అటువంటి పరిస్థితిలో, మనం ఎక్కడైనా ఏ స్టంట్ చేసినా, ఆ వీడియో వైరల్ అవుతుందనే భిన్నమైన భావన ఏర్పడింది. తాజాగా బయటపడిన ఈ వీడియోను చూస్తే దీనిలో ముగ్గురు వ్యక్తులు స్కూటర్‌పై కలిసి ప్రయాణిస్తున్నారు. ఈ సమయంలో వెనుక కూర్చున్న అమ్మాయి సడన్‌గా లేచి తన స్థానంలో నిలబడి ఉంది. ఇది చూడటానికి చాలా ప్రమాదకరంగా కనిపిస్తుంది. దీనివల్ల ఆమె ప్రాణమే కాదు, ఇతరుల ప్రాణాలూ పోతాయేమన్న భయకరంగా చేసిది. ఆ క్లిప్‌లో, ముగ్గురు అమ్మాయిలు కలిసి కూర్చుని స్కూటర్‌పై విన్యాసాలు చేస్తున్నారు. ఈ సమయంలో ఏమి జరుగుతుందంటే, చివర్లో ఉన్న అమ్మాయి అకస్మాత్తుగా తన సీటు నుండి లేచి నిలబడింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, స్కూటర్ కదులుతున్నప్పుడు మూడవ అమ్మాయి ఈ ఘనత చేస్తోంది. దీనివల్ల ఆమె ప్రాణానికే కాకుండా ఆ దారిన పోయే వారి ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతోందన్న భయం వేసింది.

# త్వరలోనే ఆర్మీలోకి ప్రచండ్ హెలికాప్టర్లు..



ఇండియన్ ఆర్మీతో పాటు నేవీకి సేవలందించేందుకు తేలికపాటి హెలికాప్టర్ అయిన 156 ప్రచండ్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుంచి కోనుగోలు చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. అందుకోసం లేటెస్ట్‌గా %నాూా%తో 62వేల కోట్ల రూపాయల డీల్ కుదుర్చుకుంది. ఇప్పటివరకు %నాూా%కి ఇదే అతిపెద్ద ఆర్డర్ కావడంతో%ొా% హెలికాప్టర్ల తయారీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, తుంకుర్ ప్లాంట్లలో ఈ ప్రచండ్ హెలికాప్టర్లు తయారుకానున్నాయి.వాస్తవానికి ప్రచండ్ హెలికాప్టర్ చాలా తేలికగా ఉంటుంది. ఇది శత్రువుల కార్యకలాపాలపై నిఘా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఇండియన్ ఆర్మీకి 90, నేవీకి కోసం 60 ప్రచండ్ హెలికాప్టర్లకు ఆర్డర్ ఇచ్చింది కేంద్రం. ఈ హెలికాప్టర్‌లో ఇద్దరు కూర్చునే సామర్థ్యం ఉంటుంది. ప్రచండ్ పొడవు 51.10 అడుగులు, ఎత్తు 15.5 అడుగులు ఉంటుంది. హెలికాప్టర్ బరువు 5800 కిలోలు ఉంటుంది. గంటకు 268 కి.మీ వేగంతో ప్రయాణించగలదీ ప్రచండ్. దీనికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే%ొా% ఏకంగా మూడున్నర గంటలపాటు నిరంతరంగా ఎగరగలుగుతుంది. ఇక ఆయుధాల పరంగా చూస్తే ఈ హెలికాప్టర్‌లో 20 %ఎఎ వీ%621 ఫిరంగి లేదా నెక్టర్ %ఒనూ%–20 టరెట్ గన్‌ని అమర్చవచ్చు. రాకెట్లు, క్షిపణులు, బాంబులను కూడా నాలుగు హార్డ్ పాయింట్లలో అమర్చుకోవచ్చు. ఈ హెలికాప్టర్‌లో ఉన్న అత్యాధునిక ఏవియానిక్స్ వ్యవస్థతో శత్రువులను గుర్తించడం చాలా సులభం. ఇక వీటిని చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో కార్యకలాపాల కోసం వినియోగించనున్నారు. మొత్తంగా భారత్ మారుతోంది. ఎన్నో దిగుమతుల నుంచి%ొా% ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే అనే స్థాయికి భారత్ చేరింది. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. అందులోభాగంగానే పూర్తి స్వదేశీ టెక్నాలజీతో 156 ప్రచండ్ హెలికార్టర్ల తయారీ కోసం హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో డీల్ కుదుర్చుకుంది కేంద్రం.

# నేడు నారీశక్తి,ఉగాది పురస్కారాలు అందుకోనున్న మగువలు.. మహారాణులు...

## సేవారంగంలో సామాజిక సేవకురాలు పీవీపీ అంజనీ కుమారి
## సాహిత్య,సాంస్కృతిక,విద్యా రంగాలలో వేమూరి రాధా రాణి,కామంచి శారద





నమస్తే హైదరాబాద్ : :నారీశక్తి,ఉగాది పురస్కారాలను నేడు మగువలు.. మహారాణులు... అందుకోనున్నారు.సోమవారం హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలోని గుండవరపు హనుమంతరావు హాల్ లో స్వర ఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాటల సమాహారం సంచిక 78 లో భాగంగా మహిళా దినోత్సవం,శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా మహిళా ఉత్సవ,ఉగాది పురస్కారాలతో పాటు మావి చిగురు తినగానే సినీ సంగీత లహరి కార్యక్రమంలో అవార్డులను అందజేయనున్నట్లు నిర్వాహకురాలు ఎస్ జానకి సేవా రత్న అవార్డు గ్రహీత 2025,బహుగళ గాయని,బెస్ట్ సింగర్ అండ్ యాంకర్ అవార్డు 2024,నారీ రత్న అవార్డు 2025, యాంకర్,సింగర్, ఆర్గనైజర్ భువన రాధ తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష సేవలందించిన సీ.ఎస్.సీ కోర్టు హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి కి సేవరంగంలో,సాహిత్య, సాంస్కృతిక,విద్యా రంగాలలో హైదరాబాద్ కు చెందిన ప్రిన్సిపాల్,కవి,సాహిత్య వేత్త వేమూరి రాధా రాణి,నెల్లూరు ఇందుకూరు పేట ఆడెమ్మ సత్రంకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు కామంచి శారదలతో పాటు మరికొంత మంది విభిన్న రంగాలలో సేవలందించిన వారికి నారీశక్తి,ఉగాది పురస్కారాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు.



అదేవిదంగా ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయితలు,గాయనీ,గాయకులు,ప్రముఖ సినీ నటులు,సంగీత సాహిత్య నాట్య గురువులు పాల్గొంటారని తెలిపారు.

# బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మచే పంచాంగ శ్రవణం





నమస్తే హైదరాబాద్ : :శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా మన అందరిలోనూ సుఖసంతోషాలను ఆయురారోగ్యాలను నింపాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యర్యంలో బీజేపీ వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం ధర్మారంలో పంచాంగ శ్రవణ%శీ% కార్యక్రమం నిర్వహించారు.స్వర్ణ కంకణం ధారి, జ్యోతిష్య జ్ఞాన ప్రదీపక డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. రైతాంగం సుభిక్షంగా ఉంటుంది.యువత అన్ని రంగాల్లో ముందుంటారన్నారు.అనంతరం వారికి బీజేపీ నేతలు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ : ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్ధనలు ఆధ్మాత్మికతను, జీవిత పరమార్థాన్ని తెలియజేస్తూ,క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజలు,పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ముస్లిం సోదరులకు ఉపవాసాలు,ప్రార్ధనలు ఇస్లాం మతంలో చాలా ముఖ్యమైనవని తెలిపారు.ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.మతసామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.



# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



నమస్తే హైదరాబాద్ : రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నెల రోజుల పాటు నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి రంజాన్ (రమదాన్) పర్వదినాన్ని జరుపుకుంటున్న తెలంగాణలోని ముస్లిం సమాజానికి దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సోదర సోదరీమణులకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.రంజాన్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు నెల రోజుల తమ ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. క్రమశిక్షణ,ప్రేమ,దయ,కరుణ,శాంతి,సహనం, సౌభ్రాతృత్వాన్ని ఇస్లాం బోధిస్తున్నదని,ఇవి నాడు, నేడు,ఏనాటికైనా అనుసరణీయం,ఆచరణీయం అని ఎంపీ వద్దిరాజు వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని చెప్పారు.ముస్లింల భద్రత, సంక్షేమానికి ఎంతగానో ప్రాధాన్యతనిచ్చారని, బీఆర్ఎస్ సీనియర్ నేత మహమూద్ అలీని హోం శాఖతో ఉప ముఖ్యమంత్రిని చేశారన్నారు.అలాగే, మైనారిటీలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను గురుకులాలను పెద్ద సంఖ్యలో ప్రారంభించారని,విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించాలనుకునే యువతకు 20 లక్షల చొప్పున ఉచితంగా అందించడం జరిగిందన్నారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1,000,16 రూపాయలు ఉచితంగా అందించారని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కేసీఆర్ సుపరిపాలనలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ దావతులతో పాటు చీరలు, దుస్తులు,నిత్యావసర సరుకులను బహుమతిగా ఇవ్వడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఈ పర్వదినాన్ని కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకోవలసిందిగా ముస్లిం సమాజాన్ని ఎంపీ వద్దిరాజు కోరారు.

NH paper 31-03-25 (4).pmd 3 3/31/2025, 1:19 AM

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి పెద్దపీట యావత్ తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

## వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని,ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని,ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు.గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు.పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు.30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఆకాంక్షిస్తూ మరొకసారి ముస్లిం సోదర సోదరీమణులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



# మండే ఎండల వేళ కూల్ న్యూస్

ఆదివారం, సోమవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. వేడి, తేమ ఆసౌకర్యమైన వాతావరణం ఉండే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు దొరణిలో మార్పు లేదు .

మంగళవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు ధోరణి స్వల్పంగా తగ్గే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణముగా కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందిదక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :–

ఆదివారం, సోమవారం:– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. వేడి, తేమ అసౌకర్యమైన వాతావరణం ఉండే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు దొరణిలో మార్పు లేదు .

మంగళవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు ధోరణి స్వల్పంగా తగ్గే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణముగా కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది

రాయలసీమ :–

ఆదివారం, సోమవారం:– పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమ అసౌకర్యమైన వాతావరణం ఉండే అవకాశముంది గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు దొరణిలో మార్పు లేదు .

మంగళవారం :– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు ధోరణి స్వల్పంగా తగ్గే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణముగా కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

కాగా ఏప్రిల్ 3 తర్వాత కోస్తాంధ్ర, యానాం, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని%ా% ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ (%×వీణ%) వాతావరణ సూచన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ మరియు యానాం మీదుగా తక్కువ ఎత్తులో ఆగ్నేయ, నైరుతి గాలులు వీచడం వల్ల వాతావరణ పరిస్థితులు ప్రభావితమవుతున్నాయి.

# ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలి


## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు నాగరాజు,నాయిని

**నమస్తే హైదరాబాద్ :** విశ్వావసు నామ సంవత్సరంలో భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని,ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకాంక్షించారు.ఆదివారం శ్రీ విశ్వా వసునామ ఉగాది పర్వదినం సందర్భంగా వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.తొలుత ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ ఎమ్మెల్యేలు నాగరాజు,నాయిని రాజేందర్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్షల పూల అర్చన సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు,కాంగ్రెస్ నాయకులు పుష్పాలు సమర్పించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు లను ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శేషు భారతికి ఆగమాడునికి బిరుదు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు శాలువాతో సత్కరించారు.ఆలయ ప్రాంగణంలో ఉన్న షిరిడి సాయినాధుకి ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళి చెరువులో నుంచి తీస్తున్న పూడిక తీతను పరిశీలించి ఆలయ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే నాయినితో కలిసి పర్యవేక్షించారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు,నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ,కొత్త లక్ష్యాలకు,కొత్త ఆలోచనలకు,ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు,తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు.ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు,సిరిసంపదలు,ఆనందాలు నిండాలి అని అభిలాషించారు.ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని,పంటలు బాగా పండాలని,రైతులు బాగుండాలని,సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని ఎమ్మెల్యే నాగరాజు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ జక్కుల రవీందర్,కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, రుగ్వేద్ రెడ్డి,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









# బీఆర్ఎస్‌లో ఉన్నందుకు ప్రవీణ్ కుమార్ సిగ్గుపడాలి



## నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

**నమస్తే హైదరాబాద్ :** :సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు.సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస పాలన,రాబందుల పరిపాలన అంటారా అని ధ్వజమెత్తారు.ఆయన జైల్లో ఉండాల్సిన వ్యక్తని ప్రవీణ్ కుమార్ ఎలా అంటున్నారని ప్రశ్నించారు. ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడాలని విమర్శించారు.బీఎస్పీ పార్టీలో ఉన్నప్పుడు మాజీ సీఎం,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాక్షసుడు,కేసీఆర్ పాలన రాక్షస పాలన అని ప్రవీణ్ కుమార్ అనలేదా అని ఎంపీ మల్లు రవి నిలదీశారు. మంత్రులకు,ఎమ్మెల్యేలకు కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని ప్రవీణ్ కుమార్ గతంలో అనలేదా అని ఎంపీ మల్లు రవి నిలదీశారు. మూడు నెలల పాటు కేసీఆర్ తనను కూడా కలవనీయలేదని గతంలో ప్రవీణ్ కుమార్ అన్నాడని గుర్తుచేశారు.మరి ఇప్పుడు ఆయన చేసే వ్యాఖ్యలు కేసీఆర్ కుటుంబ సభ్యుల కోసమా ఆయన కోసమా చెప్పాలని ప్రశ్నించారు.ఒక దళిత వ్యక్తిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై సిగ్గుపడుతున్నానని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కీలక మార్పులు తీసుకు వస్తున్నారని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం కోసం గొప్ప విప్లవాన్ని తీసుకువస్తున్నారని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

# గురుకులం ఎదుట తల్లిదండ్రుల పడిగాపులు

ఉగాది పండుగ పూట పిల్ల లను కలిసేందుకు తల్లిదండ్రులు పడిగాపులు కాశారు. స్థానిక రమేష్ నగర్‌లోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల(గుంజపడుగు) వద్ద ఆదివారం పిల్లలను కలిసేందుకు తల్లిదండ్రులు వచ్చారు. పం డుగకు పిల్లలను ఇంటికి పంపించే పరిస్థితి లేకపోవడంతో ఉగాది పండుగ పచ్చడి, బక్షాలు పిండివంటలు తీసుకొని పిల్లలకు తినిపిం చేందుకు తల్లిదండ్రులకు నిబంధనలు అడ్డువచ్చాయి. గురుకుల పాఠ శాల బయట ఉన్న తల్లిదండ్రులు, వసతిగృహంలో ఉన్న పిల్లలు నిరీ క్షిస్తూ కంటతడిపెట్టారు. వసతి గృహంలోని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను ఫోన్‌లో సంప్రదించినా నిబంధనలున్నాయని, అనుమతించ వద్దని చెప్పడంతో గంటల తరబడి గురుకుల పాఠశాల ఎదుట తల్లిదండ్రులు వేచి ఉన్నారు. చివరికి పిల్లలను కలిసేందుకు అనుమతించడంతో సంతోషంగా వారిని కలిసి అప్యాయంగా పిండివంటలు తినిపించారు.

# ఉగాది తెలుగు సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించే మహా పర్వదినం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : ఉగాది మన తెలుగు సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించే మహా పర్వదినమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2025 ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2025 సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మహిళా నాయకులు పాల్గొని ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.సంప్రదాయరీతిలో పంచాంగ శ్రవణం జరిగింది.ఇందులో 2025 నూతన సంవత్సరంలోని శుభాశుభాలు,పండుగలు, ముఖ్యమైన తేదీల వివరాలను బ్రాహ్మణులు శ్రవణంగా వినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉగాది కొత్త ఆశలు,కొత్త అవకాశాలకు నాంది చెప్తుంది.ప్రతి ఒక్కరి జీవితాల్లో శుభం,సంతోషం,ఆరోగ్యం నింపాలని ఆశిస్తున్నాను.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల సమన్వయంతో ముందుకు సాగతాం.మహిళల స్థానం మరింత బలోపేతం చేస్తాం.ఈ ఉగాది ప్రతి ఇంట్లో వెలుగు నింపాలి అని కోరుకున్నారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది అనేది సంస్కృతి,సంబురం,ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి.ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతుంది. యువతలో చైతన్యం రగిలించేందుకు ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాలు అవసరం.ఈ ఉగాది శుభశకరం కావాలని పిలుపునిచ్చారు.పలువురు నాయకులు,కార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఇంచార్జ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.


# కరప్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్ బీజేపీ..

## మంత్రి సీతక్క షాకింగ్ కామెంట్స్



నమస్తే హైదరాబాద్ : :తెలంగాణలో కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం పంపిణీ చేస్తుందని. 56 లక్షల రేషన్ కార్డులకు కేంద్రమే సన్నబియ్యం ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కేంద్రం సన్న బియ్యమిస్తే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు.ఈ విషయంపై మంత్రి సీతక్క స్పందించారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన పన్నెండేళ్లలో సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పాలని మంత్రి సీతక్క ప్రశ్నించారు.ఆదివారం సూర్యాపేటలోని పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటో పెట్టాలని బండి సంజయ్ అన్నారని.. కానీ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క నిలదీశారు.కరప్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్ బీజేపీ ప్రభుత్వమేనని,అంబానీలకు పేదల సంపదను ప్రధాని దోచిపెట్టారని ఆరోపించారు.ఇందులో బీజేపీ నాయకులు వాటాలు తీసుకుంటున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి పంపిస్తే రూ.48 పైసలే తిరిగి వస్తున్నాయని చెప్పారు.మరి కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోలు పెడతారా అని మంత్రి సీతక్క ప్రశ్నించారు.

# మహిళలదే అగ్రస్థానం.. గ్రూప్ -1 జనరల్ ర్యాంకింగ్స్ విడుదల




తెలంగాణ గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్స్ లో మహిళలు సత్తా చాటారు. గతంలో ఇచ్చిన ప్రొవిజనల్ మార్కుల తర్వాత అభ్యంతరాలు ఉన్న వారి పేపర్ల రీకౌంటింగ్ పూర్తి చేసి జీఆర్ఎల్ విడుదల చేసింది టీజీపీఎస్సీ. 563 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్ -1 లో గతేడాది అక్టోబర్ లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 6న ప్రొవిజనల్ మార్కులు రిలీజ్ చేయగా.. ఆదివారం ఉగాది పర్వదినాన అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం రిలీజ్ చేశారు.మహిళలే టాప్.. టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ -1 జనరల్ ర్యాంకింగ్స్ లో టాపర్ గా మహిళ నిలిచింది. మల్టీ జోన్ 2 కు చెందిన ఓసీ అమ్మాయికి మొత్తం 900 మార్కులకు గాను 550 వచ్చాయి. ఆ తర్వాతి రెండు స్థానాల్లో పురుషులు ఉండగా.. టాప్ 10 లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం. 525 మార్కులకు పైగా ఆరుగురికి వచ్చాయి. 52 మంది అభ్యర్థులకు 500 లకు పైగా మార్కులు వచ్చాయి. 563 గ్రూప్ -1 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష నిర్వహించింది. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ లో అవసరమైనంత మందిని సర్టిఫికేట్ వెరికేషన్ ను కు పిలవనున్నారు. సర్టిఫికేట్ వెరికేషన్ ను కు పిలిచే వారికి వ్యక్తిగతంగా సందేశంతో పాటు వెబ్ సైట్ లోను జాబితాను పొందుపరచనున్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగాలు సాధించిన వారి తుది జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేయనుంది.ఏప్రిల్ 1 నుంచి ఏ ఎడాదికి ఆ ఎడాది ఫైనాన్షియల్ ఇయర్ ఆయా ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల ఆధారంగా పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ భావిస్తోంది. అందుకు ప్రభుత్వం నుంచి ప్రతి ఎటా ఖాళీల భర్తీ ప్రతిపాదనలు రాగానే అదే ఫైనాన్షియల్ ఇయర్ లో నియామకాలు పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

# విద్యవైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



నమస్తే హైదరాబాద్ : :ఉచిత పథకాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు.అన్నీ ఫ్రీఫ్రీ అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం లేదు.జీతాలు కూడా చెల్లించలేని స్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు.పరిధికి మించి అప్పులు చేస్తే అప్పులూ పుట్టని స్థితికి వస్తారు.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నేతలు పరిస్థితులను గమనించాలి. విద్య,వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు అని సూచించారు.

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి.

## బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువును పొడిగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే మూడు రోజులు ప్రభుత్వం సెల వు దినములు కావడంతో కొంతమంది అర్హులైన వారికి సరైన సర్టిఫికెట్స్ కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రములకొరకు అర్జీలు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి అప్లికేషన్స్ అందరు చేసుకొనేలా సమయం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పాఠశాల మైదానాన్ని శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



నమస్తే హైదరాబాద్ : ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక శిబిరం లో భాగంగా మూడవ రోజు శుక్రవారం రఘునాథపురం ప్రాథమిక పాఠశాల హాలో మైదానాన్ని శుభ్రం చేశారు. కంప చెట్లను తొలగించి పాఠశాల మైదానంను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి రెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రోగ్రామ్ ఆఫిసర్ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ కమటం రమేశ్ వివరాలు చెప్పారు.

# జటాయు కాస్మెటిక్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇఫ్తార్ విందు

నమస్తే హైదరాబాద్ : జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బండి లక్ష్మణ్ మరియు మమత యాదవ్ ముస్లిం మైనారిటీ హాస్టల్స్ లో నీ విద్యార్థులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగినది అలాగే జటాయిక్ కాస్మెటిక్స కంపెనీ ప్రొడక్ట్స్ బాడీ వాష్ ,జటాయు డిటర్జెంట్ స్టూడెంట్స్ కి ఇవ్వడం జరిగినది వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.జటాయు కాస్మెటిక్స్ ఫ్రాంచైజీస్ వచ్చే నెల నుండి పట్టణాల వారీగా ఫ్రాంచెస్ అవకాశం అందరికీ ఇస్తున్నట్టు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి సిఐ వన్ టౌన్ సిఐ దేవయ్య హాజరు కావడం జరిగింది విద్యార్థులతో ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులైన ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండరాజు సతీష్ బాలక్ కిషన్ లో పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ ఉద్యోగుల సేవలను గుర్తించాలి.
## సి.ఎచ్ మురళీ కృష్ణ. డిపో మేనేజర్

**నమస్తే హైదరాబాద్ :** ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగులను గౌరవించుకోవడం మన భాద్యత అని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్. మురళీ కృష్ణ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట డిపో లో రిటైర్మెంట్ అవుతున్న డ్రైవర్లు టి. మల్లయ్య, ఎస్ బాల్ రెడ్డి, కండక్టర్లు డి రామస్వామి, ఎం. ముత్యాలు దంపతులను శాలువా , మెమెంటో లతో డిపో మేనేజర్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎర్రంబెల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



**నమస్తే హైదరాబాద్ :**
ప్రతి నెలా చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా శనివారం భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ పౌరహక్కుల దినోత్సవంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారుల హాజరై, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలున్నా, అధికారుల హాజరు శాతం మాత్రం ఆశించినంతగా ఉండడం లేదని ఆయన అన్నారు. గ్రామాల్లోని ప్రజల మధ్య అనైక్యత , కుల వివక్షతలు, అంటరానితనం, కుల బహిష్కరణలు, , పరువు హత్యలు, చేతబడి లాంటి సామాజిక రుగ్మతలతో పాటు, భూ సమస్యలు, తాగు నీటి సమస్య, స్మశాన వాటికలోని సౌకర్యాలు, పాఠశాల లోని సమస్యలు పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లోని పిల్లల ఆరోగ్యం, రక్షణ కోసం తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వేసవిలో పిల్లలు ఒంటరిగా ఉండడం వల్ల ఇబ్బందులు కలుగకుండా చూడాలని, బాల్య వివాహాలు చేయరాదని ఆయన కోరారు. పౌరహక్కల దినోత్సవ సమావేశంలో భువనగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం, ఏపిఎం దినకర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుక్యా గుండు రావు, ఎఎస్ఐ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి హేమలత, అమ్మా ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ఆరోగ్యశాఖ కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, ఆశావర్కర్ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్అనిత, గ్రామ కారోబార్ సత్తయ్య , గ్రామస్తులు మొలుగు మహేష్, నర్సింహ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

## అలరించిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
## సర్వ మతాల సారం ఒక్కటే
## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి




**నమస్తే హైదరాబాద్ :**
పాఠశాలలో ఘనంగా ముందస్తుగా ఉగాది రంజాన్ పర్వదిన పండుగలను పురస్కరించుకొని శనివారం నాడు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉ షారాణి అన్నారు. ముందుగా విద్యార్థులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది,రంజా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .పండగలను పురస్కరించుకొని ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, తిథి వార, నక్షత్రాల, గురించి విపులంగా అవగాహన కల్పించారు.ఋతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతుందన్నారు. ఉగాది తెలుగు లోగిళ్ళలో నవ కాంతులను నింపుతుందని చెప్పారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మెలమని , కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని, కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని, జీవితమంటే తీపి చేదుల కలయిక అని, అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో ముస్లిం హిందూ పిల్లలు వారి సాంప్రదాయ దుస్తుల వేషధారణలో విద్యార్థులు మెరిసారు. విద్యార్థుల ఐక్యత భావన చూస్తే చాలా సంతోషం కలిగిస్తుందని ఆమె వివరించారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరీ సోదరీమణుల పండుగ వేడుకలు పురస్కరించుకొని పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సర్వ మతాల సారం ఒక్కటేనని ఉషారాణి అన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగపై విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటారని చెప్పారు. దైవభక్తి శాంతి,సమైక్యతకు సోదర స్నేహ భావాలు , దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ పర్వదినం అన్నారు. ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషులలో ప్రేమ సోదర భావం మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశం అన్నారు.అనంతరం ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో అలరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాల ఉపాధ్యాయలు అర్చన, శిరీన్, స్వప్న, శ్యామల, రజియా, ఖాజా, దీపిక, పద్మ, సరిత, శోభ రాణి, ఫారహీన్, స్వాతి, జ్యోతి, మల్లమ్మ, రుక్సానా, రేణుక, ఫజల్, సంతోషి, శ్రీ లలిత, హేమ లత, కల్పనా, ఆమనీ, కవిత, సుజాత, గీత రాణి, ప్రియాంక, కృష్ణ వేణి, సంతోషి, స్వరూప, భాగ్య లక్ష్మి, మహబూబ్, శామీమ్, జభిమున్నిసా, మధుప్రియ, మాధవి, సరిత, పోచమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# - బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు రూపాయలు ఇవ్వాలి
## మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి.
## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




**నమస్తే హైదరాబాద్ :**
బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి 500 కోట్ల రూపాయలు కేటాయించి తక్షణమే పూర్తి చేసి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, మండల వ్యాప్తంగా లింక్ రోడ్లు, కాల్వపై బ్రిడ్జిల నిర్మాణం, ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల రూపాయల నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలని కోరారు.

శనివారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం డిప్యూటి తహశీల్దార్ కే. కళ్యాణ్ గారికి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో నేటికీ ఇండ్లు, ఇండ్లా స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆయా గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మాణానికి 10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో లింకు రోడ్ల సమస్య ఉన్నదని వాటిని పరిష్కరించాలని కోరారు. అనాజిపురం రాయపహాడు మధ్యన, బస్వాపురంలో ఉసిల్లవాగు మధ్యన, ముత్తిరెడ్డిగూడెంలో బసవపురం కాల్వపైన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ దగ్గర కృష్ణాపురం, పెంచికల పహాడ్ ఇతర గ్రామాలకు పోవడానికి జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేయాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి చెరువు ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, ఆ నీటి ద్వారా అనాజిపురం చెరువును నింపాలని డిమాండ్ చేశారు. ఇంకా పెండింగ్ లో ఉన్న రుణమాఫీని, రైతు భరోసాను రైతులకు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పేరుక పోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నరసింహ్మా, శాఖ కార్యదర్శులు బోడ ఆంజనేయులు, నేదునూరి వెంకటేశం, కూకుట్ల కృష్ణ, మండల నాయకులు దయ్యాల మల్లేశం, నరాల చంద్రయ్య, గుండెబోయిన దానయ్య , బండి శ్రీను, తోటకూరి నాగరాజు, ఐలయ్య, మల్లేష్, తెల్జూరి మాణిక్యం, గంగాధరి భాను, ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఎర్రబోన నర్సింహ, మేకల భాను, చిన్నం కృష్ణంరాజు, సబిత, బాసాని యాదయ్య, సిలువేరు సత్తయ్య, బోనగిరి రాములు, పల్లెర్ల స్వామి, నర్సింహ, పద్మ, చంద్రమ్మ, జంగంపల్లి రాజు, ఎలిమినేటి ఐలయ్య, నారికాడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఏప్రిల్ 9న అమరావతిలో సీఎం ఇంటికి భూమిపూజ!

అమరావతి రాజధానిలో ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్తగా కొనుగోలు చేసిన స్థలంలో ఏప్రిల్ 9న శంకుస్థాపన చేయనున్నారు. కొత్తగా కొనుగోలు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. వెలగపూడి రెవెన్యూ పరిధిలోని %జు%6 రోడ్డుకు ఆనుకుని 5 ఎకరాల స్థలం కొనుగోలు చేసారు సీఎం చంద్రబాబు. అమరావతి పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ లోపే రిజిస్ట్రేషన్ ప్రక్రియ, భూమి పూజ చేసి వెంటనే నిర్మాణాలను ప్రారంభించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇంటి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ ప్రదేశం అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్కు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. భవిష్యత్తులో రాజధానిగా మరింత ప్రాధాన్యత పొందనున్న ఈ ప్రాంతంలో ఒక ప్రతిష్టాత్మకమైన ఇంటిని నిర్మించాలని ఆయన సంకల్పించారు. ఇంటి నిర్మాణంలో బహుళ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఉద్యానవనం, రక్షణ సిబ్బందికి ప్రత్యేక గదులు, వాహనాల పార్కింగ్ వంటి అంశాలను ముందుగా పరిగణనలోకి తీసుకున్నారు. వీటిని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యమంత్రి ఇంటి పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని నిశ్చయించుకున్నారు. ఈ పనుల వేగవంతంలో భాగంగా ఇటీవల మంత్రి లోకేశ్ కార్యాలయ సిబ్బంది, వాస్తు సిద్ధాంతులు కలిసి స్థలాన్ని పరిశీలించారు. భూమి చదును చేసే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

## బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శిగా రాజేష్



**నమస్తే హైదరాబాద్ :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రజిల్లా కార్యదర్శి జాడి పోచం ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ పట్టణ కమిటీ ఎన్నిక జరిగింది, ఇందులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా కొంకుల రాజేష్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శిగా ఆవునూరి రాజు, పట్టణ అధ్యక్షులుగా రామగిరి వెంకన్న, సహాయ కార్యదర్శిగా గొర్ల కృష్ణ, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి లింగన్న, మరియు చిప్పకుర్తి బాపు, ముఖ్య సలహాదారుగా కంపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులుగా ఆడెపు రాజమౌళి, కార్యవర్గ సభ్యులుగా నాతరి స్వామి, కాంపల్లి బాపు, దేవునూరి కిషన్, కొక్కుల జగదీష్ కుమార్, కామెర రామచందర్, సాలుగంటి సారన్న లను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శి జాడి పోశం గారు మాట్లాడుతూ బెల్లంపల్లి అడ్డాల మీద రోజు వందలాది మంది కార్మికులు పని కోసం వస్తుంటారు కనుక అక్కడ ఒక రూమ్ ని ఏర్పాటు చేసి అందులో మెడికల్ కిట్లు, మంచినీరు, వాష్ రూమ్ ఫెసిలిటీస్ ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ఇంతకుముందే ఎన్నోసార్లు సంబంధిత అధికారులను కోరడం జరిగిందని కానీ వారి నుండి ఎలాంటి స్పందన రావడంలేదని కార్మికులమంతా ఒక్కటై మన హక్కులను సాధించుకోవాల్సిన సమయం వచ్చిందని వచ్చే నెల 13వ తారీఖున జరిగేటువంటి జిల్లా మహాసభను వేలాదిమంది కార్మికులు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది, నియోజకవర్గ కార్యదర్శి కొంకుల రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చినటువంటి జిల్లా కార్యదర్శి జాడి పోచం జిల్లా నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి వెంకట స్వామికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి




**నమస్తే హైదరాబాద్ :** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి వెళ్లాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలుపరుస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అన్నారు. తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరూ అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి చేస్తున్నారని, మన గ్రామాల్లో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అధికారులతో, మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరింప చేస్తానని అన్నారు. ఉగాది తర్వాత బీర్ల ఫౌండేషన్ సేవలు ప్రారంభిస్తామని అన్నారు. గ్రామాల్లో పనిచేసే కార్యకర్తలని జడ్పిటిసిలుగా,సర్పంచులుగా ,ఎంపీటీసీలుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ఢిల్లీలో చేస్తున్నారు, మనం గల్లీలో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిసెట్టి నర్సింలు, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు పలుగుల శ్రీనివాస్, నిఖిల్ గౌడ్, దేవరాజ్ పవన్ రాజ్ ,సోన్నాయిల రఘు, పాంగల బాలకృష్ణ పని గట్ల సుదర్శన్, రాజారాం నాయక్ , సోమోల వెంకటేశం, బోరేడ్డి మహిపాల్ రెడ్డి, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## హైకోర్టు అడ్వకెట్ అసోసియేషన్ ట్రెజరర్ గా పాపయ్య ఎన్నిక.

**నమస్తే హైదరాబాద్ :**" తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ కోశాధికారిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్దాకుల పాపయ్య గెలుపొందారు.
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది పెద్దాకుల పాపయ్య ఉన్నత పదవి పొందడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,సొంత ఊరికి ,మండలానికి గుర్తింపు తెచ్చినందుకు గాను పలువురు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులను మరెన్నో సాధించాలని కోరుకుంటున్నారు.

## శ్రీశైలం శివయ్య దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం.. ఐపీఎస్ అధికారి దుర్మరణం





నాగర్ కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీశైలం దర్శనానికి వెళ్తున్న మహారాష్ట్ర ఐపీఎస్ అధికారి సుధాకర్ పాతరే, ఆయన బంధువు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఉగాది పండుగ ముందురోజు నల్లమల అడవిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అమ్రాబాద్ మండలం దోమలపెంట ఆక్టోపస్ వ్యూ పాయింట్ సమీపంలో శ్రీశైలం నుంచి వస్తోన్న ఆర్టీసి బస్సు, బాధితులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఘటనలో మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి డా సుధాకర్ పాతరే, ఆయన బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో ఇన్నోవా కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న ఈగలపెంట పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసారు. అనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ కు తరలించారు. అయితే దారిలో వెల్దండ సమీపంలోనే ఇద్దరు తుదిశ్వాస విడిచారు. మృతదేహాలు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రైనింగ్ కోసం హైదరాబాద్‌కు ప్రస్తుతం డా,సుధాకర్ పాతరే ముంబై పోర్ట్ జోన్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఆయన %ఐ×+% గా ప్రమోషన్ పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక విధుల్లో భాగంగా ప్రస్తుతం ఆయన %పీూా% లో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్ తో కలిసి ఇన్నోవా కారులో ప్రయాణం అయ్యారు. మరి కొన్ని నిమిషాల్లో శ్రీశైలం చేరుతామనగా మృత్యువు కబళించింది. ఇక డా,సుధాకర్ పాతరే మరణ వార్త తెలియడంతో ఆయన కుటుంబంలో విషాదం నిండుకుంది. మరోవైపు డా,సుధాకర్ పాతరే మృతిపట్ల ముంబై పోలీస్ కమిషనర్ వివేక్ సంతాపం తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల ఉపాధ్యక్షుడు

**నమస్తే హైదరాబాద్ :** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శనివారం కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ,ఓ బి సి గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, కుంభ వెంకటేష్, ఆవుల వెంకటేశం, ఆవుల కృష్ణమూర్తి ,ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్ బొత్త నకయ్య, బొత్త మామిడి శెట్టి మహేష్ బొత్త మల్లయ్య కొత్త దయానంద్ కూతురు సత్తయ్య ,కుమ్మరి బాల నరసింహ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**నమస్తే హైదరాబాద్ :** /తుక్కాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల క్రాంతి గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందిస్తూ వైద్య ఖర్చులకోసం జె వై జి ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్ వారి కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి నల్లమాస సత్యనారాయణ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎదునూరి వెంకయ్య రాచకొండ పాండు మద్రి మల్లారెడ్డి యువజన నాయకులు రాసాల లింగస్వామి యాదవ్ రసాల శరత్ మాకోలు భాను రాళ్ల బండి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు



## రాజపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** రాజపేట మండల కేంద్రంలోని అతిథి గృహంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై స0విధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సెలవేరు బాలరాజు గౌడ్, మాలోత్ విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, పాండవుల బసవరాజు గౌడ్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, బత్తిని సుధాకర్ గౌడ్, అత్తవెల్లి శ్రీకాంత్, తిరుపతి, చెన్నయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, బాధ్యులు, పార్టీ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



# సినిమా



# వేసవిలో దానిమ్మ జ్యూస్ తాగొచ్చా..?



వేసవి కాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఉష్ణోగ్రతలు పెరిగే సమయంలో నీటి లోపం వల్ల ఒళ్లు అలసటకు గురవుతుంది. అలాంటప్పుడు ఆరోగ్యానికి మేలు చేసే దానిమ్మ రసం తాగడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి తగిన శక్తిని అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.దానిమ్మ రసంలో విటమిన్ %జ%, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా వేసవిలో తరచూ వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు వంటి సమస్యలు రావచ్చు. అలాంటప్పుడు ఈ రసం తాగడం వల్ల శరీర రక్షణ వ్యవస్థ బలపడుతుంది.దానిమ్మ రసాన్ని తాగడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా సహాయపడుతుంది. ఇది అధిక భోజనం చేయకుండా ఉండటానికి సహాయపడుతుంది. దీనివల్ల అధిక బరువు సమస్యను ఎదుర్కొనే వారు దానిమ్మ రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి చర్మాన్ని తేమగా కాంతివంతంగా ఉంచుతాయి. వేసవిలో చర్మ సమస్యలు ఎక్కువగా వస్తాయి. అలాంటి పరిస్థితుల్లో దానిమ్మ రసం తాగడం ద్వారా చర్మం ఆరోగ్యంగా మెరుగుపడుతుంది.దానిమ్మలో ఉండే పాలీఫెనాల్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తప్రసరణను మెరుగుపరిచి గుండె సంబంధిత సమస్యలు రాకుండా కాపాడతాయి. రక్తపోటు సమస్య ఉన్నవారు దీనిని తాగడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.దానిమ్మ పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా దీనిని భద్రంగా తాగవచ్చు. అయితే అధిక మోతాదులో తీసుకోకుండా వైద్యుల సూచన మేరకు మాత్రమే తాగాలి.దానిమ్మ రసంలో పీచు అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యను తగ్గించడమే కాకుండా పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.దానిమ్మ రసంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. దీని వల్ల జాయింట్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలు తగ్గుతాయి.దానిమ్మ రసం తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగవుతుంది. జ్ఞాపకశక్తిని పెంచి మేధస్సును బలంగా ఉంచుతుంది.వేసవి కాలంలో అలసట అనుభవించే వారు దానిమ్మ రసం తాగడం వల్ల శరీరానికి తగినంత శక్తి లభిస్తుంది. ఇది నిత్యం ఉల్లాసంగా, చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది.దానిమ్మ రసంలో ఉండే పోషకాలు జుట్టు ఒత్తుగా, బలంగా పెరగడానికి ఉపయోగపడతాయి. ఇది తలకు తగిన పోషణను అందించి, చుండ్రు సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది.


వేసవిలో దానిమ్మ రసం తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరానికి తగినంత హైడ్రేషన్‌ను అందించడంతో పాటు, రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది. అయితే మితంగా తాగితేనే మంచి ఫలితాలు పొందవచ్చు.

# క్రేజీ ఛాన్స్ మిస్సైందే..

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంలోని ఊ అంటావా మావా ఊహు అంటావా సాంగ్ ఎంతగా పాపులర్ అయ్యిందో చెప్పక్కర్లేదు. ఈ పాటలో సమంత డ్యాన్స్ మూమెంట్స్, ఎక్స్ ప్రెషన్స్ మరింత హైలెట్ అయ్యాయి. అప్పట్లో ఈ సాంగ్ సోషల్ మీడియా సెన్సేషన్. అయితే ఈ పాటకు సామ్ ఫస్ట్ ఛాయిస్ కాదట. ఇటీవల జరిగిన రాబిన్ హుడ్ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత రవిశంకర్ ఒక ఆసక్తికరమైన సమాచారాన్ని వెల్లడించారు. పుష్ప సినిమాలోని 'ఊ అంటవా ఊహు అంటవా' అనే పాటకు ముందుగా హీరోయిన్ కేతిక శర్మను తీసుకోవాలనుకున్నారట. రాబిన్ హుడ్ సినిమాలో కేతిక అదిదా సర్ ప్రైజు అంటూ స్పెషల్ సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో కొన్ని స్టెప్స్ పై విమర్శలు రావడంతో సినిమాలో ఆ స్టెప్స్ తొలగించారు.ఇటీవల జరిగిన రాబిన్ హుడ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో, ఆ చిత్ర నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ.. "ఈ సాంగ్ చేయడానికి అంగీకరించినందుకు కేతికకు థాంక్స్ చెప్పాలి. పుష్ప సినిమాలో ఊ అంటావా ఊహు అంటావా పాటకు ముందుగా కేతికను తీసుకోవాలని అనుకున్నాము. కానీ అది కొన్ని కారణాలతో జరగలేదు. ఈసారి మాత్రం రాబిన్ హుడ్ కోసం తీసుకున్నాం. అలాగే ఈ సినిమాలో నటించిన శ్రీలీలకు సైతం థ్యాంక్స్ " అని అన్నారు. రాబిన్ హుడ్ సినిమాలో నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించగా.. కేతిక శర్మ స్పెషల్ సాంగ్ చేసింది. అలాగే క్రికెటర్ డేవిడ్ వార్నర్ కీలకపాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. సమంత నటించిన ఊ అంటావా.. ఊహు అంటావా సాంగ్ ఎంతగా పాపులర్ అయ్యిందో చెప్పక్కర్లేదు. సామ్ కిల్లింగ్ ఎక్స్ ప్రెషన్స్, మైండ్ బ్లోయింగ్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ మరింత హైలెట్ అయ్యాయి. ఈ పాట అప్పట్లో సోషల్ మీడియాను ఊపేసింది.



# చట్ట ప్రకారం మీ దగ్గర ఎంత బంగారం ఉండొచ్చు.. ఈ లిమిట్ దాటితే జప్తు చేస్తారు జాగ్రత్త



మన దేశం ప్రజలు బంగారు ప్రియులు. బంగారు ఆభరణాలను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఆర్థిక స్థోమతకు తగ్గట్టుగా నగదును పొదుపు చేసుకుని మరీ పసిడిని కొనుగోలు చేస్తుంటారు. పండగలు, పెళ్లిళ్లు ఇలా శుభకార్యం ఏదైనా బంగారం కొంటూనే ఉంటారు. బంగారాన్ని ఓ హోదాగా భావించి ఒంటి నిండా బంగారు ఆభరణాలతో ముస్తాబు అవుతారు. ఎక్కడికెళ్లినా సరే బంగారం ఉండాల్సిందే. అయితే బంగారం గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం? అసలు మీరు ఒంటినిండా బంగారం వేసుకుంటున్నారు కదా అది ఎంత వరకు మీ దగ్గర ఉండాలో అన్న విషయం ఎవరికైనా తెలుసా? మోతాదుకి మించి బంగారం మీ వద్ద ఉంటే ఏం జరుగుతుందో తెలుసా?బంగారం గురించి ఇలాంటి విషయాలు చాలా మందికి తెలియదు. అందులో చట్ట ప్రకారం ఒక వ్యక్తి దగ్గర ఎంత బంగారం ఉండాలి? పరిమితిని మించి ఉంటే ఏం జరుగుతుంది? భారతదేశంలో ఆదాయపు పన్ను చట్టం ప్రకారం వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినపుడు మీ వద్ద పరిమితికి మించి బంగారం ఉంటే ఎలా వచ్చిందో చెప్పాల్సిన అవసరం ఉంటుంది. పరిమితికి మించి ఉంటే ఆధారాలు : చట్టం ప్రకారం మహిళలు, పురుషులు బంగారం సమానంగా కలిగి ఉండరాదు. పెళ్లయిన మహిళ తన వద్ద 500(50 తులాలు) గ్రాములు, వివాహం కాని మహిళలు 250(25 తులాలు) గ్రాములు బంగారం కలిగి ఉండొచ్చు. మగవారికి వివాహమైనా, అవివాహితుడైనా 100(10 తులాల) గ్రాముల వరకే కలిగి ఉండాలి. ఈ పరిమితులకు మించి పసిడి ఉంటే సరైన ఆధార పత్రాలు చూపించాలి. ఆదాయ మార్గాలను రుజువు చేయాల్సిన అవసరం ఉంటుంది. సరైన ఆధారాలు చూపించకుంటే పరిమితికి మించి ఉన్న బంగారాన్ని ఆదాయపు పన్ను అధికారులు జప్తు చేసే అవకాశం ఉంటుంది. సో ఇక నుంచి బంగారం కొనడం మాత్రమే కాదు.. ఎంత మేరకు బంగారాన్ని కొనుగోలు చేసి ఒంటి మీదగానీ, ఇంట్లో గానీ దాచుకోవచ్చో తెలుసుకోండి. మీరు బంగారం తీసుకున్నప్పుడు షాపువాడు కచ్చితంగా రశీదు ఇస్తాడు. అది ఎప్పుడూ జాగ్రత్తగా మీ వద్ద ఉంచుకుంటే మేలు.

# ఎట్టకేలకో విజయం.. చెన్నైని చిత్తుగా ఓడించిన రాజస్థాన్

ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 6 పరుగుల తేడాతో చెన్నై ఓడిపోయింది. ఈ సీజన్‌లో రాజస్థాన్ తొలి విజయం సాధించగా, చెన్నైకి ఇది రెండో ఓటమి.గౌహతిలో 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు మాత్రమే చేయగలిగింది. రవీంద్ర జడేజా 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఎంఎస్ ధోని 11 బంతుల్లో 16 పరుగులు చేసి ఔటయ్యాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 63 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. వనిందు హసరంగా 4 వికెట్లు పడగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. నితీష్ రాణా 36 బంతుల్లో 81 పరుగులు చేశాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ 37 పరుగులు చేశాడు. ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, మతీష్ పతిరానా తలా 2 వికెట్లు పడగొట్టారు.చెన్నై సూపర్ కింగ్స్: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్, శివం దుబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, జామీ ఓవర్టన్, నూర్ అహ్మద్ మరియు మతీష్ పతిరానా. ప్రభావం: శివం దుబే, ముఖేష్ చౌదరి, డెవాన్ కాన్వే, షేక్ రషీద్, సామ్ కుర్రాన్.

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, సంజు సామ్సన్, నితీష్ రాణా, రియాన్ పరాగ్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్మెయర్, వనిందు హసరంగా, జోఫ్రా ఆర్చర్, మహీష్ తీక్షణ, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ. ప్రభావం: కునాల్ సింగ్ రాథోడ్, శుభం దుబే, ఫజల్హాక్ ఫరూఖీ, కుమార్ కార్తికేయ, యుధ్వీర్ సింగ్.





Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 31-03-25 (4).pmd 8 3/31/2025, 1:19 AM